MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 65 | బుధవారం 13 మే 2026 | పేజీలు : 4 | వెల : 3/-









- ఇంధన పొదుపు మనమూ పాటిద్దాం
- ప్రధాని సూచనలు పాటిద్దాం
- యుద్ధ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించాలి
- రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణపై రెండ్రోజుల్లో విధాన ప్రకటన
- విద్య, వైద్యంలో తిరుగులేని స్థానం
- బైసర్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

# ప్రజాప్రతినిధులు.. కాన్వాయ్ వాహనాలు తగ్గించాలి

**అమరావతి**

పశ్చిమ ఆసియా యుద్ధ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన 8 అంశాలను మనమూ పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా ఓ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అమరావతిలోని నిడమర్రులో బుధవారం బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం చంద్రబాబు - మిగతా2లో






## ప్రతిభావంతులైన జర్నలిస్టులకు అవార్డులు

### సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ వెల్లడి



**(అంకుశం, విజయవాడ, మే 13):**

జర్నలిజంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మీడియా ప్రతినిధులు 2025--26సంవత్సరానికి గాను అవార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ అన్నారు. స్థానిక మీడియా అకాడమీ కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ తో కలిసి బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవార్డుల ఎంపిక, ప్రదానం కోసం మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఛైర్మన్ గా నలుగురు సభ్యులతో కూడిన కమిటీ ని ప్రభుత్వం నియమించిందని ఆయన వెల్లడించారు. ఇండియా టుడే పూర్వ ఎడిటర్ ఏ.ఏ.వి. ప్రసాద్, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొ.డి.వి.ఆర్. మూర్తి, - మిగతా2లో

## అనంతకు నారా లోకేష్ రాక రేపు

### నారా లోకేష్ పర్యటన విజయవంతం చేద్దాం

### ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేసిన ఘనత నారా లోకేష్‌దే



**అంకుశం న్యూస్ అనంతపురం మే 13**

అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనను ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త నాయకులు ఐకమత్యంతో విజయవంతం చేయాలని అనంతపురం శాసనసభ్యుడు దగ్గుబాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. కరవు సీమకు అంతర్జాతీయ సంస్థ కియాను తీసుకొచ్చిన ఘనత.. అదే కరవు సీమలో రేపు యుద్ధవిమానాల తయారీ పరిశ్రమను తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇది సీబీఎన్ బ్రాండ్ కు.. మంత్రి నారా లోకేష్ కృషికి నిదర్శనమన్నారు. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి గల్లా టౌన్ షిప్ లో టిడిపి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి లోకేష్ రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నట్టు తెలిపారు. గురువారం పుట్టపర్తికి ప్రత్యేక హెలికాప్టర్ లో చేరుకుని అక్కడి నుంచి బత్తలపల్లికు వచ్చి ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శిస్తారన్నారు. ఆ తర్వాత సాయంత్రం 7గంటలకు శ్రీనగర్ కాలనీలో గల్లా టౌన్ షిప్ లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పాల్గొంటారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చాలాసార్లు అనంతపురం జిల్లాకు వచ్చినప్పటికీ ఈసారి పర్యటనకు చాలా ప్రత్యేకత ఉందన్నారు. జిల్లాకు జీవనాడి లాంటి ఆర్డీటీ సంస్థకు గత వైసీపీ ప్రభుత్వంలో ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ ఆగిపోయిందన్నారు. వైసీపీ నాయకుల నిర్లక్ష్యం వలన ఆర్డీటీ సేవలు ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. లక్షలాది మందికి సేవలందించే సంస్థ కార్యకలాపాలు ఆగకూడదని.. యవగళం పాదయాత్రలో మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని హోం మంత్రి అమిత్ షా తో పలుసార్లు సంప్రదింపులు జరిపారన్నారు. ఆ తర్వాత నారా లోకేష్ ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా ఆర్డీటీ గురించి ప్రత్యేకంగా మాట్లాడారన్నారు. ఆయన కృషి వలనే ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయిందన్నారు. - మిగతా2లో

## మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం

### సెర్ప్‌లో సంస్కరణల సమీక్షలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**(అంకుశం, అమరావతి, మే 13):**

మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని ఇందులో భాగంగానే రాష్ట్రంలో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మంత్రి విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో సెర్ప్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే పలు అంశాలపై మంత్రి చర్చించడంతో పాటు సూచనలు కూడా చేశారు. సెర్ప్‌లోని అన్ని స్థాయిల సిబ్బంది ఒక్కఒక్కట-- కీలక పనితీరు సూచికలు ఖరారు చేయడం.. చేతివత్తులు, కులవత్తుల వారికి నైపుణ్యం మెరుగుపరుచుకునేలా శిక్షణ యూనిట్ల ఏర్పాటు, తొలి విడతలో 3-- 4 జిల్లాల్లో పైలెట్ పద్ధతిలో ఈ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. పాడి పరిశ్రమ ప్రధాన జీవనోపాధిగా ఉన్న అన్ని గ్రామాల్లో పశుగ్రాసం - మిగతా2లో



# రైతులకు గుడ్ న్యూస్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను పెంపునకు ఆమోదం తెలిపింది. ఖరీఫ్ పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు రూ.2.6 లక్షల కోట్లు వెచ్చించాలని నిర్ణయించింది. అగ్రికల్చర్ కాస్ట్ ప్రైసెస్ కమిషన్ సిఫార్సుల మేరకు వివిధ పంటలకు కనీస మద్దతు ధరలను కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. క్వింటా వరికి కనీస మద్దతు ధరను రూ.72 పెంచి రూ.2,441 చెల్లించాలని నిశ్చయించింది. క్వింటా జొన్న కనీస మద్దతు ధరను రూ.4,023కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

"ఏడాదికి 824.41 లక్షల మిలిటన్ టన్నుల పంట సేకరణ చేస్తున్నాం. పంట ఖర్చుకు అదనంగా 50 శాతం కనీస మద్దతు ధరగా నిర్ణయం చేశాం. 2014–26 మధ్య ఖరీఫ్ పంటలకు రూ.19 లక్షల కోట్ల కనీస మద్దతు ధర చెల్లించాం. 2014–26 మధ్య 8,746 లక్షల మిలిటన్ టన్నుల ఖరీఫ్ పంట సేకరించాం. యూపీఏ హయాం కంటే నాలుగు రెట్లు అధికంగా రైతులకు ఖరీఫ్ చెల్లింపులు చేస్తున్నాం" అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

పంటల వారీగా కనీస మద్దతు ధర

మోదీ సర్కార్ రైతులకు మేలు చూకూరేలా ఈసారి ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను ప్రకటించింది. వాటి వివరాలు ఇప్పుడు చూద్దాం.

క్వింటా వరికి కనీస మద్దతు ధర రూ.2,441
క్వింటా వరి(ఏ–గ్రేడ్)కి కనీస మద్దతు ధర రూ.2,461
క్వింటా జొన్నలు (హైబ్రిడ్) కనీస మద్దతు ధర రూ.4,023
క్వింటా జొన్నలు (మల్దండి) కనీస మద్దతు ధర రూ.4,073
క్వింటా సజ్జల కనీస మద్దతు ధర రూ.2900
క్వింటా రాగుల కనీస మద్దతు ధర రూ.5,205
క్వింటా మొక్కజొన్నల కనీస మద్దతు ధర రూ.2,401
క్వింటా కందుల కనీస మద్దతు ధర రూ.8,415
క్వింటా పెసల కనీస మద్దతు ధర రూ.8,780
క్వింటా మినుముల కనీస మద్దతు ధర రూ.8,200
క్వింటా పత్తి (మధ్యశ్రేణి) కనీస మద్దతు ధర రూ.8,267
క్వింటా పత్తి (దీర్ఘ శ్రేణి) కనీస మద్దతు ధర రూ.8,667
క్వింటా పల్లి కనీస మద్దతు ధర రూ.7,517
క్వింటా ప్రొద్దుతిరుగుడు విత్తనాల కనీస మద్దతు ధర రూ.8,343
క్వింటా సోయాబీన్ (ఎల్లో) కనీస మద్దతు ధర రూ.5,708

కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి కేటాయింపులు

స్వచ్ఛమైన ఇంధన (క్లీన్ ఎనర్జీ) ఉత్పత్తిని పెంపొందించడం, విదేశీ మారక ద్రవ్యాన్ని భారీగా హరించే దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడం లక్ష్యంగా బొగ్గు గ్యాసిఫికేషన్? ప్రాజెక్టులను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం రూ.37,500 కోట్ల మేర ప్రోత్సాహకానికి మంత్రిమండలి బుధవారం ఆమోదం తెలిపింది.

"ఈ కోల్ గ్యాసిఫికేషన్ కోసం రూ.37,500 కోట్లను కేటాయించాం. దీని ద్వారా దాదాపు రూ.3000 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాం. అలాగే 75 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫై చేయడానికి ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరుగుతుంది" అని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. మన దేశంలో ప్రస్తుతం 401 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని, ఇవి రానున్న 200 ఏళ్లకు సరిపోతాయని వైష్ణవ్ పేర్కొన్నారు. "ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల గురించి మనందరికీ తెలుసు. కాబట్టి మనం ఆత్మనిర్భర్ (స్వయం సమృద్ధి)గా మారడానికి అన్ని రకాల నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే బొగ్గు గ్యాసిఫికేషన్?పై ఈ రోజు ఒక పెద్ద నిర్ణయం తీసుకోవడం జరిగింది" అని వైష్ణవ్? చెప్పారు.

కోల్ గ్యాసిఫికేషన్ అంటే పొడి బొగ్గును సింథటిక్ గ్యాస్? (సింగ్యాస్?)గా మార్చే ప్రక్రియ. దీనిని ప్రత్యామ్నాయ ఇంధనంగా ఉపయోగిస్తారు. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ ప్రక్రియ ద్వారా మిథనాల్, ఎరువులు, హైడ్రోజన్?, రసాయనాల ఉత్పత్తి చేయడానికి వీలవుతుంది. దీని వల్ల మనం దిగుమతి చేసుకునే చమురు (83 శాతం), మిథనాల్? (90 శాతానికి పైగా), అమ్మోనియా (13–15 శాతం)పై ఆధారపడడం తగ్గుతుంది. అంతేకాదు ఇది ఎల్?ఎన్?జీ, యూరియా, అమ్మోనియం నైట్రేట్?, అమ్మోనియా, కోకింగ్ కోల్ లాంటి వాటి దిగుమతులపై ఆధారపడడం తగ్గిస్తుంది. అదే సమయంలో దేశీయ వనరుల వినియోగాన్ని పెంచి స్వయంసమృద్ధిని ప్రోత్సహిస్తుంది. అందుకే 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యాన్ని సాధించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది.

# హిందూయిజం ఒక జీవన విధానం

హిందూయిజం అనేది జీవన విధానమని, ఈ విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం లేదా పూజలు చేయడం తప్పనిసరేం కాదని తొమ్మిది మంది న్యాయమూర్తుల సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. హిందూయిజంపై విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఇంట్లో ఒక దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుందని తేల్చి చెప్పింది. కేరళలోని శబరిమల ఆలయం సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లతో పాటు దావూదీ బోహ్రాలతో సహా పలు మతాలు పాటించే మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరిపే క్రమంలో బుధవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ ధర్మాసనంలో న్యాయమూర్తులు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి కూడా ఉన్నారు. శబరిమల ఆలయ ప్రవేశ తీర్పును 2018 సెప్టెంబర్ 28న సుప్రీంకోర్టు ఇచ్చింది. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 10 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలను శబరిమల ఆలయంలోకి అనుమతించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని 4:1 మెజారిటీతో ఆనాడు సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు ఇచ్చింది.



2018 నాటి ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పునస్సమీక్ష పిటిషన్లపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. దీనిపై తమ వాదనలను కూడా వినాలంటూ పలువురు మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. ఈ విచారణలో భాగంగా 15వ రోజున (బుధవారం) మధ్యంతర పిటిషన్ దాఖలు చేసిన ఒక పక్షం తరఫున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ వాదనలు వినిపించారు.

**ఇప్పుడందరూ వేదాలను అంగీకరిస్తున్నారా?**

"హిందూ మతంలోని పలు వర్గాల నుంచే సామాజిక న్యాయం కోసం డిమాండ్ వస్తోంది. హిందూయిజాన్ని ఒక మత వర్గంగా నిర్వచించారు. మతం, తత్వశాస్త్రానికి సంబంధించిన అన్ని విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరించేవాడే హిందువు అని 1966లో తీర్పు ఇచ్చారు. హిందువులందరి అభిప్రాయాలను తీసుకోకుండానే గతంలో కోర్టులు ఈవిధంగా ఒక నిర్ణయానికి వచ్చాయి. హిందువుల్లో ఎవ్వరూ ఎప్పుడూ అలా చెప్పలేదు. నాకు వేదాల పట్ల అత్యంత గౌరవం, గొప్ప ఆరాధనా భావం ఉన్నాయి. కానీ, నేడు హిందువులుగా వర్గీకరించిన ప్రతి ఒక్కరూ అన్ని ఆధ్యాత్మిక, తాత్విక విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరిస్తున్నారు అన్నది వాస్తవమేనా?" అని మధ్యంతర పిటిషన్ దాఖలుచేసిన ఒక పక్షం తరఫున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ సుప్రీంకోర్టులో వాదన వినిపించారు.

**అందుకే హిందూ మతాన్ని జీవన విధానం అంటారు**

ఈ వాదనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న స్పందిస్తూ, "అందుకే హిందూ మతాన్ని ఒక జీవన విధానం అంటారు. ఒక హిందువు హిందువుగా ఉండటానికి తప్పనిసరిగా గుడికి వెళ్లడం గానీ, ఏదైనా ఆచారం పాటించడం గానీ అవసరం లేదు" అని ఆమె పేర్కొన్నారు. "ఆచారబద్ధంగా ఉండాల్సిన అవసరం లేదు. ప్రజలు తమ విశ్వాసాన్ని కలిగి ఉండటానికి ఎవరూ అడ్డు రాలేరు" అని జస్టిస్ నాగరత్న తెలిపారు. "ఒక వ్యక్తి హిందూ మత విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి, గుడిసెలో దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుంది" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఈసందర్భంగా కీలక వ్యాఖ్య చేశారు.

# రోడ్లపైకి వచ్చి జెన్-జీ నిరసనలు చేపట్టాలి

నీట్–యూజీ 2026 పరీక్షలో పేపర్ లీకేజీలు, అక్రమాల ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పరీక్ష రద్దు అయిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెన్–జీ (యువత) రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్? అరవింద్ కేజ్రీవాల్ బుధవారం పిలుపునిచ్చారు. 2014 నుంచి ఇప్పటి వరకు దేశంలో 93 కంటే ఎక్కువ పరీక్ష పేపర్ లీజేకీ ఘటనలు జరిగాయన్నారు. దీని వల్ల 6కోట్లకు పైగా యువత ప్రభావితమయ్యారని ఆరోపించారు. తాజా నీట్?–యూజీ పేపర్ లీకేజీల్లో సీనియర్ నాయకుల ప్రమేయం ఉందనే అర్థం వచ్చేలా కేజ్రీవాల్ మాట్లాడారు. కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ ఏవైనా దిద్దుబాటు చర్యలు తీసుకోగలదా? అని జెన్?–జీని ప్రశ్నించారు.

"2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 93 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయి. వాటిలో మెజారిటీ పేపర్ లీకేజీలు రాజస్థాన్, యూపీ, ఉత్తరాఖండ్?, గుజరాత్? లాంటి బీజేపీ ప్రభుత్వాలున్న రాష్ట్రాల్లోనే జరిగాయి. దీనివల్ల 6 కోట్ల మంది యువత నష్టపోయారు. అయితే ఈ రాష్ట్రాల్లో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు ఉండడం కేవలం యాదృచ్ఛికం కాదు. ఇటీవలి నీట్ పేపర్ లీకేజీకి రాజస్థాన్ కేంద్ర బిందువుగా మారిందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఇది ఒక అనుమానాన్ని కలిగిస్తోంది. ఈ కేసులో వారి నాయకుల ప్రమేయం ఉందా? అదే నిజమైతే, సీబీఐ మాత్రం ఏం చేయగలదు? నేను జెన్?–జీని ఓ విషయం అడగాలని అనుకుంటున్నాను. ఇది ఇలాగే కొనసాగాలా? నేపాల్?, బంగ్లాదేశ్?లో జెన్?–జీ యువత రోడ్లపైకి వచ్చి వారి ప్రభుత్వాలనే మార్చగలిగినప్పుడు, మన యువత ఈ పేపర్ లీకేజీ ఘటనలో ప్రమేయం ఉన్న మంత్రులను జైలుకు పంపలేరా? మీపై నాకు పూర్తి నమ్మకం ఉంది. పేపర్ లీకేజీ విషయంలో ప్రమేయం ఉన్నవారిని నిలదీయండి. వారిని జైలుకు పంపండి. రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపండి. ఈ నీచమైన ఆటను ముగించండి."




**నీట్–యూజీ పరీక్షా విధానంలో సంస్కరణలు!**

నీట్–యూజీ నిర్వహణలో గల వ్యవస్థాగత వైఫల్యాలను చూపుతూ, పరీక్షా విధానంలో సంస్కరణలు కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అంతేకాదు, ఎన్?టీఏ స్థానంలో మరింత పటిష్టమైన, స్వయంప్రతిపత్తి గల సంస్థను ఏర్పాటు చేయాలని కోరింది. నీట్–యూజీ రీటెస్ట్‌ను పర్యవేక్షించడానికి రిటైర్డ్? సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన, సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్? నిపుణులతో కూడిన ఒక ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని ఫైమా విజ్ఞప్తి చేసింది.

**ఇంతకీ ఏం జరిగింది?**

మే 3న జరిగిన నీట్?–యూజీ పరీక్షను ఎన్?టీఏ రద్దు చేసింది. ఎందుకంటే అంతకు ముందే ఆ పేపర్ వాట్సాప్? ద్వారా లీక్ అయినట్లు వార్తలు వచ్చాయి. ప్రాథమిక దర్యాప్తులో అది వాస్తవమేనని తెలిసిందని, అందుకే పరీక్షను రద్దు చేసినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. మరోవైపు ఈ కేసు దర్యాప్తును కేంద్రం సీబీఐకు అప్పగించింది. మరోవైపు మే 2026 పరీక్ష కోసం అభ్యర్థులు నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ డేటా, వివరాలు, ఎంచుకున్న పరీక్ష కేంద్రాలు మార్చుకోవాల్సిన అవసరం లేదని, రీటెస్ట్?కు అవి సరిపోతాయని ఎన్?టీఏ స్పష్టం చేసింది. అంతేకాదు పరీక్ష ఫీజు రీఫండ్ చేస్తామని, త్వరలో నిర్వహించనున్న నీట్?–యూజీ పరీక్షను పూర్తి ఉచితంగా నిర్వహిస్తామని, అదనపు రుసుములు వసూలు చేయమని పేర్కొంది. అయితే ఈ పరీక్ష తేదీల వివరాలు విడిగా మరోసారి చెబుతామని వెల్లడించింది. రీక్ష రద్దు వల్ల అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు కలిగే ఇబ్బందిని గుర్తించామన్న ఎన్‌టీఏ, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని సూచించింది. మన దేశం వైద్యవిద్య కోసం అంటే, ఎంబీబీఎస్, బీడీఎస్ సహా ఇతర అండర్? గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నీట్–యూజీ పరీక్ష నిర్వహిస్తారు. కాగా ఈ పరీక్షను మే 3న పెన్ అండ్ పేపర్ మోడ్‌లో నిర్వహించారు. భారతదేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో మొత్తం 5400 కంటే ఎక్కువ కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ అయిన నేపథ్యంలో వీరు మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ప్రజాప్రతినిధులు.. కాన్వాయ్ వాహనాలు తగ్గించాలి

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ.. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని, దీని వల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందన్నారు. పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లటం అందరికీ చాలా పెద్ద ఫ్యాషన్‌గా మారింది. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా నిలవాలి. సెక్యూరిటీని కూడా కుదించుకోవాలి. విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలన్న ప్రధాని సూచనలను పాటిద్దాం. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని చెప్పారు. దీనిపైనా ప్రజలు ఆలోచన చేయాలి. మన దేశంలో, రాష్ట్రంలోనూ మంచి పర్యాటక ప్రాంతాలున్నాయి. ప్రజలు విదేశాలకు వెళ్లడం కంటే స్వదేశంలో పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలి. పరిశ్రమలకు, సంస్థల ఏర్పాటుకు అనుమతులన్నీ ఆటోపైలట్ మోడ్‌లో ఇచ్చే బాధ్యత తమదని, నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించే బాధ్యత పారిశ్రామిక వేత్తలదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విద్య, వైద్యంలో ఆంధ్రప్రదేశ్ తిరుగులేని స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. 2027లో ఇదే రోజున అమరావతిలో కిమ్స్ ఆస్పత్రి ప్రారంభం కావాలి. ప్రజలకు సేవ చేసేందుకు భాస్కరరావు కిమ్స్ ఏర్పాటు చేశారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు విస్తరించి 30 వేల కోట్ల ఆస్తిగా మారింది. అమరావతి అభివద్ధిలో భాగస్వామి అయ్యేందుకు ముందుకొచ్చిన బైసర్‌ను, కిమ్స్ ఎండీ డాక్టర్ భాస్కర్‌రావును అభినందిస్తున్నాను. విద్య, వైద్యంలో తిరుగులేని స్థాయిలో ఉండేలా 25 కిమ్స్ ఏర్పాటువుతోంది. మెడికల్ కాలేజీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి లక్ష మందికి నైపుణ్యం అందించేలా సంస్థ ఎదగనుంది. ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టింది. రాష్ట్ర బడ్జెట్‌లో వైద్యారోగ్య శాఖకు రూ.20 వేల కోట్లు కేటాయించాం. చాలా దేశాల్లో వద్ధాప్య సమస్య ఉంది. వైద్యుల కంటే నర్సులకు, పారామెడికల్ సిబ్బందికి డిమాండ్ ఉంది. ఈ రంగంలో నైపుణ్యాలు పెంచుకోవాలని సీఎం సూచించారు.

## అనంతకు నారా లోకేష్ రాక రేపు

-మొదటిపేజీ తరువాయి

అందుకే మంత్రి నారాలోకేష్ కు కృతజ్ఞతలు చెప్పడంతో.. అలాగే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో జిల్లాకు వస్తున్న తరుణంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ క్యాడర్ మొత్తం సిద్ధంగా ఉందన్నారు. ఈ పత్రికా సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కమిటీ సభ్యులు తలారి ఆదినారాయణ, కొండవీటి భావన, సంగా తేజస్విని, సిమెంట్ పోలన్న, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ అర్షదుల్లా, క్లస్టర్ ఇంచార్జ్ లు సరిపుటి రమణ, సాకే లక్ష్మీనరసింహ, డిష్ నాగరాజు, వన్నూరప్ప, రాజారావు, పొట్లూరి కేశవ నాయుడు, కాయగూరల శ్రీధర్, దళవాయి రమాదేవి, గోపాల్ గౌడ్, చేపల హరి, టిడిపి జిల్లా మీడియా కో ఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, మాజీ కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి నాయకులు మోహన్ కుమార్, కురుబ నారాయణస్వామి, నెట్టెం బాలకృష్ణ, బిల్డర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన జర్నలిస్టులకు అవార్డులు

-మొదటిపేజీ తరువాయి

రిటైర్డ్ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్యన్నారాయణ మ్మూర్తి సభ్యులుగాను, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ మెంబర్ కన్వీనర్ గాను వ్యవహరిస్తారని వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో జారీ అయిన ఉత్తరువుల ప్రకారం 12 అవార్డులను ఇవ్వనున్నట్లు చైర్మన్ తెలిపారు. వీటిలో కొన్నింటిని కమిటీ విచక్షణతో, మరి కొన్నిటిని దరఖాస్తులు కోరి అర్హులైన వారిని ఎంపిక చేస్తామన్నారు. లైఫ్ టైం అచీవ్ మెంటు అవార్డుకు రూ. 3 లక్షలు, ఉత్తమ జర్నలిస్టు, ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డులకు రూ. 2 లక్షలు చొప్పున, మిగిలిన అవార్డులకు రూ 1 లక్ష చొప్పున ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయా అవార్డులకు అర్హతలు, దరఖాస్తుకు చివరి తేదీ ఎప్పుడనేది తర్వాత వెల్లడిస్తామన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ మాట్లాడుతూ జర్నలిస్టుల అవార్డులు ప్రతి యేటా ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. 2017 తరువాత మళ్ళీ 2025--26 సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనపరిచిన జర్నలిస్టులకు అవార్డులు ఇచ్చే సాంప్రదాయాన్ని ప్రభుత్వం పునరుద్ధరించిందని ఆయన తెలిపారు. ఒక వారం రోజుల్లో అవార్డులకు సంబంధించిన ప్రకటనను విడుదల చేస్తామని తెలిపారు. సమావేశంలో సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ వి. మణిరాం, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ ఐ. సూర్య చంద్ర రావు, డిప్యూటీ డైరెక్టర్ డి. రమేష్, సి.ఆర్. మీడియా అకాడమీ మేనేజర్ ఎం.భాస్కర నారాయణ విజయవాడ రాష్ట్ర సమాచార కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.వి. మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం

-మొదటిపేజీ తరువాయి

పెంపకం ప్లాట్లను అభివద్ధి చేయడంతో పాటు ఐదు కంటే ఎక్కువ పాడి పశువులు ఉన్న స్వయం సహాయక సంఘాల ( ఏఎ) మహిళలను గుర్తించి.. పాల సేకరణ, బాట్లింగ్, సొంత బ్రాండ్ మార్కెటింగ్‌పై శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఇళ్ల వద్ద పెరటి కోళ్ల పెంపకం కోసం మదర్ హేచరీల ఏర్పాటుకు ప్రోత్సాహకాలపై చర్చించారు. ఎంపిక చేసిన మండలాల్లో పొట్టేళ్ల పెంపకం యూనిట్లను ప్రోత్సహించడం, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద మహిళా సంఘాల సభ్యులందరినీ సంతృప్తి స్థాయిలో నమోదు చేయడం, -- బ్యాంకుల నుంచి డేటాను సేకరించి సెర్ప్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయడం, నమోదు, క్లెయిమ్‌ల పరిష్కార పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయిలో హెల్ప్ డెస్కుల ఏర్పాటుపై చర్చించారు. పీఎం సూర్య ఘర్ యోజన కింద సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు సహకారం అందించడంతో పాటు మండల సమాఖ్యలు లేదా గ్రామ సంఘాల ద్వారా విద్యుత్ వాహనాల చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రోత్సహించాలని కూడా నిర్ణయించారు. ఈ సమావేశంలో సెర్ప్ అడిషనల్ సీఈవో శ్రీరామ్ నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర

నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిన సీబీఐ, ఐదుగురు నిందితులను అరెస్టు చేసింది. అంతకుముందు, మహారాష్ట్రలో ఓ మహిళను అరెస్ట్ చేసిన పోలీసులు ఆమెను సీబీఐకి అప్పగించారు. మరోవైపు చీూా తీరును నిరసిస్తూ దిల్లీలో ఏబీవీపీ కార్యకర్తలు భారీ ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. నాశిక్‌కు చెందిన శుభం ప్రశ్నాపత్రం కోసం 10 లక్షలు వెచ్చించాడని, దాన్ని 15 లక్షలకు అమ్ముకున్నట్లు తెలుస్తోంది.

**మహిళ అరెస్ట్– సీబీఐ అధికారులకు అప్పగింత**

నీట్ ప్రశ్నాపత్రం లీక్ కేసులో మహారాష్ట్రలోని బిబ్వేవాడి ప్రాంతానికి చెందిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ఆమెను చాలాసేపు ప్రశ్నించిన తర్వాత సీబీఐ అధికారులకు అప్పగించారు. అయితే పేపర్ లీక్ వ్యవహారంలో ఆమె పాత్ర ఏంటన్న వివరాలను పోలీసులు వెల్లడించలేదు. తమకు వచ్చిన సమాచారం మేరకు ఆ మహిళను అరెస్టు చేశామన్న పోలీసులు, ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తున్నందున వారికే అప్పగించినట్లు తెలిపారు. మరోవైపు పేపర్ లీక్ ఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. దిల్లీలోని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కార్యాలయం వెలుపల ఏబీవీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. చీూాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకతన ఉండేలా చర్యలు తీసుకోవాలని నినదించారు. ఈ క్రమంలో ూాదీవూ సభ్యులు ఎన్టీయే కార్యాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించడం ఉద్రిక్తతలకు తావిచ్చింది. బారికేడ్ల పైకి ఎక్కినవారిని పోలీసులు వెనక్కి లాగి పడేశారు. శాస్త్రి భవన్ వెలుపల కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు నిర్వహించారు. 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని చీూఖ× కార్యకర్తలు మండిపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని, చీూాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**రూ. 10 లక్షలు పెట్టి ప్రశ్నాపత్రం కాపీని కొనుగోలు**

నీట్ పేపర్ లీక్ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. పుణెకు చెందిన ఓ వ్యక్తి నుంచి నాశిక్‌కు చెందిన శుభం ఖైర్నార్ 10 లక్షలు పెట్టి ప్రశ్నాపత్రం కాపీని కొన్నట్లు తెలిపారు. ఆ కాపీని 15 లక్షలకు హరియాణా వాసికి శుభం అమ్ముకున్నాడు. అనంతరం పేపర్ సెట్‌లు హరియాణా, రాజస్థాన్‌లోని పెద్ద కోచింగ్ సెంటర్లతో పాటు జమ్మూకశ్మీర్, బిహార్, కేరళకు కూడా వెళ్లినట్లు తెలుసుకున్నారు.

# ఆర్ డి టి హాస్పిటల్కురానున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

– పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో భారీ స్వాగత ఏర్పాట్లు

– మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలుకుదాం.. శ్రీరామ్ పిలుపు

**అంకుశం న్యూస్ అనంతపురం మే 13:** అనంతపురం జిల్లాలో 50 సంవత్సరాలకు పైగా బడుగు బలహీన వర్గాలు దళితులు అన్ని వర్గాలకు విశిష్ట సేవలు అందించిన ఆర్డిటి నిర్మించిన బత్తలపల్లి లో గల హాస్పిటల్ నారా లోకేష్ పరిశీలించనున్నారు బత్తలపల్లి హాస్పిటల్ నందు గల ఫాదర్ ఫెర్రర్ ఘాట్ను సందర్శించి మంచు ఫెర్రర్ అనే ఫెర్రర్లతో మాట్లాడనున్నారు ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నేడు శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లికి రానున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ శ్రేణులు బత్తలపల్లిని పసుపుమయంగా మార్చేశారు. నేడు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ లో మంత్రి లోకేష్ పుట్టపర్తి చేరుకోనున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బత్తలపల్లికి రానున్నారు. బత్తలపల్లిలో ఆయన ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో ధర్మవరం టీడీపీ ఇన్



ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. ధర్మవరం పట్టణం నుంచి బత్తలపల్లి వరకు టీడీపీ జెండాలు వెలిశాయి. బత్తలపల్లి ఏకంగా పసుపుమయంగా మారింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా శ్రీరామ్ మంచినీరు, మజ్జిగ, భోజన ఏర్పాట్లు చేయడంతో పాటు కార్యకర్తలు ఎక్కడా ఇబ్బంది పడకుండా స్వాగత ఏర్పాట్లు చేశారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాతో పాటు ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయించిన తర్వాత తొలిసారి లోకేష్ జిల్లాకు వస్తుండటంతో ఎటు చూసినా నారా లోకేష్ ఫ్లెక్సీలు వెలిశాయి. దీంతో బత్తలపల్లి, ధర్మవరంలో



ఒక సందడి వాతావరణం కనిపిస్తోంది. మంత్రి నారా లోకేష్ కు మనమంతా కృతజ్ఞతలు చెప్పాల్సిన సమయం ఇది అని ఈ సందర్భంగా శ్రీరామ్ కార్యకర్తలతో అన్నారు. ఆర్డీటీ సేవలు ఆగకుండా వేలాది మందికి పరోక్షంగా ఆయన సాయం చేసారన్నారు. ఢిల్లీ స్థాయిలో ఆయన ఎంతో కృషి చేయడం వలనే ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయిందన్నారు. అందుకే ఆయనకు స్వాగతం పలికేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలంతా తరలి రావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు...

# సమన్వయంతో నర్సరీ గ్రోయర్స్కు అండగా ఉంటాం.

**అంకుశం న్యూస్ విశాఖపట్నంమే 13:** పరస్పర సహకారంతో ముందుకు సాగుదాం. సమన్వయంతో అవకాశాలు అందిపుచ్చు కొందాం. ఆంధ్రప్రదేశ్ నర్సరీ గ్రోయర్ అసోసియేషన్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం శ్రీనివాస మంగా పురంలో గోపాలం రవీంద్ర గారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నర్సరీ గ్రోయర్స్ కు సహాయం అందించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ముఖ్యంగా నీరు, విద్యుత్తు, అధిక ధరలు, మార్కెటింగ్ లాంటి సమస్యలతో పాటు వాతావరణ ప్రతికూలత, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయే వారిని ఆదుకోవాలని అన్నారు. అసోసియేషన్ కంపెనీ చట్టాల పరిధిలో మొక్కల పెంపకం, అమ్మకాలు పెంచడానికి ప్రయత్నిస్తామన్నారు. నర్సరీ మొక్కలకు మంచి అవకాశాలు ఉన్నాయని. దీంతోపాటు నర్సరీలో ఆర్గానిక్ ఉత్పత్తులను అమ్మకాలు ద్వారా ఆర్థికంగా ఊతం ఉంటుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అసోసియేషన్ అందిస్తుందని, మనిషికి మొక్కలకు అభినవభావ సంబంధం ఉంటుందని అన్నారు. సంఘం స్ఫూర్తితో పరిచయాలతో ఒకరికొకరు సహాయం



చేసుకోవడమే ప్రామాణికంగా ఉండాలన్నారు. అంతరించిపోతున్న అరుదైన మొక్కలను, ఔషధ గుణాలు కలిగిన మొక్కలను ఆదరించి ప్రజలకు అందుబాటులో తక్కువ ధరలకు అందించడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా ఆకుల చలపతిరావు , ఉపాధ్యక్షులుగా శ్రీమతి సరిత విజయవాడ ,ప్రధాన కార్యదర్శిగా నరసింహారెడ్డి దర్శి ,సహాయ కార్యదర్శులుగా చాంతాటి రమేష్ శ్రీకాకుళం, బండి అన్న రవి అంగళ్లు , కోశాధికారిగా మన్నే శ్రీనివాసరావు విజయవాడ ,సమన్వయకర్తగా లక్ష్మీనారాయణ బాపట్ల, పౌర సంబంధాల అధికారిక రాజ్ కుమార్ విజయవాడ ,కార్యవర్గ సభ్యులుగా




రంగస్వామి పాణ్యం,, కృష్ణమూర్తిజంగారెడ్డిగూడెం, ఆకివీడు ప్రసాద్, ఆకుల మునిరత్నం తిరుపతి, కాకినాడ వి ప్రసాద్, గుంటూరు ఉమా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు డాక్టర్ యం . ఆర్.యన్. వర్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో నర్సరీ అసోసియేషన్ అందుపుచ్చుకుని ప్రజలకు తక్కువ ధరలో మొక్కలు అందించాలని, సంగం ఐక్యతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో నర్సరీ గ్రోయర్స్ అసోసియేషన్ స్థానిక నాయకులు హరికృష్ణ, కోటేశ్వరరావు, బాలరావి, మునిరత్నం, ముని శాఖర్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

– సత్యసాయి వాటర్ సప్లై కార్మికుల సమస్యలను పరిష్కరించండి

– త్రాగునీటి సమస్యపై జిల్లా అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్సీ వై.శివరామరెడ్డి



**అంకుశం ఉరవకొండ మే 13 :** ఉరవకొండ నియోజకవర్గంలో తీవ్ర త్రాగునీటి సమస్య నెలకొన్నదని, గత 15 రోజులుగా నియోజవర్గంలోని వివిధ మండలాలలో ప్రజలు త్రాగునీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తున్నారని ఎమ్మెల్సీ వై.శివరామరెడ్డి పేర్కొన్నారు. బుధవారం త్రాగునీటి సమస్యపై అనంతపురం జిల్లా ఆర్ డబ్ల్యూ ఎస్ సూపరిండెంటింగ్ ఇంజనీర్ మరియు సత్యసాయి త్రాగునీటి సరఫరా జిల్లా అధికారులతో ఆయన మాట్లాడారు. గత 15 రోజులుగా ఉరవకొండ నియోజకవర్గంలోని బెలుగుప్ప, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల ప్రజలు త్రాగునీటికై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సత్యసాయి వాటర్ సప్లై కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న కారణంగా త్రాగునీటి ఎద్దడి మరింత తీవ్రతరం అయిందన్నారు. సమస్య పరిష్కరించడానికి ఇంతవరకు ప్రభుత్వ యంత్రాంగం ప్రయత్నం చేయకపోవడం ఏమిటని ఎమ్మెల్సీ ప్రశ్నించారు.కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందన్నారు. దీనితో నియోజకవర్గంలోని చాలా గ్రామాలలో త్రాగునీటి సమస్య నెలకొని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వేసవికాలం అవ్వటంతో ప్రజలతోపాటు పాడి పశువులకు కూడా త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయని అధికారుల దృష్టికి ఎమ్మెల్సీ తీసుకెళ్లారు.స్పందించిన అధికారులు సమస్య నెలకొన్న మాట వాస్తవమేనని,రెండు రోజుల్లో ఈ సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ వై శివరామరెడ్డికి హామీ ఇచ్చారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

– ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం.

– పట్టణ టూ టౌన్ సిఐ రెడ్డప్ప



**అంకుశం న్యూస్ ధర్మవరం; మే 13:** అనంతపురం జిల్లా, ధర్మవరం పట్టణ పరిసర ప్రాంతాలలో వరుసగా మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద నుండి ఆరు మోటార్ల సైకిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా అనంతపురం పట్టణం ఇటుకలపల్లి కు చెందిన చాకలి మధు, కదిరి పట్టణానికి చెందిన షేక్ ముబారక్ లను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. నిందితులు పాత మోటార్ సైకిల్ లను, బలహీనమైన లేదా చెడిపోయిన, లాక్ ఉన్న వాహనాలను లక్ష్యంగా చేసుకొని డూప్లికేట్ డమ్మీ కీస్ తయారు చేసుకుని దొంగతనాలను చేసేవారని తెలిపారు. తదుపరి వేరే చోట వాటిని విక్రయించే వారిని తెలిపారు. నీతో నిందితులు జల్సాలకు అలవాటు పడి అక్రమంగా డబ్బులు సంపాదించే వారిని తెలిపారు. అదేవిధంగా ధర్మారం కాకుండా పలు కేసులలో కూడా నిందితులుగా ఉన్నారని తెలిపారు. తదుపరి ప్రజలకు ఒక సూచన ఇస్తూ తమ యొక్క వాహనాలను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, బయట పార్కు చేసినటువంటి ద్విచక్ర వాహనాలను నకలు తాళం ఉపయోగించి దొంగతనం చేస్తున్నారన్న విషయాన్ని అందరూ గమనించాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలకు చైన్ లాక్ సహాయంతో రెండు టైర్స్ లాక్కు కూడా చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ద్విచక్ర వాహనమునకు జిపిఎస్ ట్రాకింగ్ను ఉపయోగించుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలకు చట్టపరమైన పత్రాలు లేకుండా ఎటువంటి వాహనాలను కొనుగోలు చేయరాదని తెలిపారు. అలా ఎవరైనా మీ వద్దకు తక్కువ ధరకు పత్రాలు లేకుండా వాహనాలు అమ్మేందుకు వచ్చినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# చంద్రబాబు పర్యటనలో ఎటువంటి లోపాలు ఉండకూడదు

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు కేంద్ర రక్షణ శాఖ మంత్రివర్యుల పుట్టపర్తి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.....





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, మే 13:** ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు పుట్టపర్తి పర్యటనలో ఎటువంటి లోపాలు ఉండకూడదని అధికారులు అందరూ జాగ్రత్తగా పని చేయాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అన్నారు. ఈనెల 15న శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ముఖ్యమంత్రి వర్యుల సభ విజయవంతంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ మరియు కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ అధికారులతో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయం, సభా ప్రాంగణం, వేదిక నిర్మాణం, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన కార్యక్రమం



**అంకుశం న్యూస్, గుంతకల్లు, మే 13 :**గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని బలిజ కళ్యాణ మండపంలో ఈరోజు మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను ఉద్దేశించి డీఎస్పీ, సి.ఐలు మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ముఖ్యంగా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాల వంటి అంశాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే, శక్తి టీమ్ సేవలు, మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీస్ స్టేషన్‌లో అందించే సేవల గురించి కూడా తెలియజేశారు– మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని అధికారులు హితవు పలికారు. కుటుంబ మరియు సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యత వహించాలని సూచించారు. మహిళలు ప్రయాణాల్లో లేదా కొత్త ప్రదేశాల్లో ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలి. వేధింపులు లేదా అసభ్య ప్రవర్తన ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. పోక్సో, తదితర చట్టాలు మరియు ఆస్తి హక్కుల వంటి చట్టపరమైన అంశాలపై కనీస అవగాహన పెంచుకోవాలి. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా బ్యాంక్ వివరాలు లేదా వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని వివరించారు. బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పరిధిలోని పోలీస్ స్టేషన్ కి లేదా 112 కి సమాచారం అందించాలని, తక్షణ సహాయం చేయడానికి పోలీస్ శాఖ ముందుంటుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ లు వంశీకృష్ణ, ప్రవీణ్ కుమార్ , వెంకటెశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనంత: నూతన భవనంలోకి YCP కార్యాలయం మార్పు



**అంకుశం న్యూస్, అనంతపురం, మే 13:** అనంతపురం జిల్లా వైసీపీ కార్యాలయం కొత్త భవనంలోకి మార్చారు. రెండో రోడ్లోని పాత కార్యాలయాన్ని నూజ కాలనీలోని నూతన భవనంలోకి మార్చినట్లు జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇకనుంచి పార్టీ కార్యకలాపాలు మొత్తం కొత్త భవనం నుంచే కొనసాగుతాయని అన్నారు. జిల్లాలోని వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు ఈ మార్పు గమనించాలని కోరారు

## భారతీయ జనతా పార్టీ మండల పదాధికారుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే13:** అనపర్తి శాసనసభ్యులు వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యశాలలో భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం,అలాగే ప్రతి బూతులో BLA-2 నియమించడం ,SIR పై కార్యచరణ మండల పదాధికారులకు వివరించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు మరికొందరు ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## కిసాన్ సెజ్ లో మహానాడు సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి సుభాష్

మహానాడు కమిటీల కన్వీనర్లు,కోకన్వీనర్లు, సభ్యులతో సమీక్ష





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే13:** కిసాన్ సెజ్ లో మహానాడు సన్నాహక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ,మంత్రులు వాసంశెట్టి సుభాష్,ఆనం రామనారాయణరెడ్డి,ఎన్ఎండీ ఫరూక్, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి ,అనగాని సత్యప్రసాద్, మండపల్లి రాంప్రసాద్ రెడ్డి,కొల్లు రవీంద్ర, అనిత,ఎంపీ వేమిరెడ్డి దంపతులు, జిల్లా పార్టీ అధ్యక్షులు బీదా రవిచంద్ర,కిలారి రాజేష్,మంతెన సత్యనారాయణ రాజు ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలు, మహానాడు కమిటీల కన్వీనర్లు, కోకన్వీనర్లు, సభ్యులతో సమీక్ష నిర్వహించి మహానాడు విజయవంతానికి పక్కా ప్రణాళికతో వ్యూహరచన చేసిన అగ్రనేతలు. యుద్ధప్రాతిపదికన సాగుతున్న ఏర్పాట్లు పరిశీలించారు. బ్యూటిఫికేషన్ అండ్ శానిటేషన్ కమిటీ కన్వీనర్ గా కమిటీ సభ్యులకు సమీక్ష నిర్వహించిన మంత్రి వాసంశెట్టి సుభాష్, పట్టాభిరామ్, కమిటీ సభ్యులు, మరికొందరు ముఖ్యనాయకులు

## భక్త ఆంజనేయ స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి, యువ నాయకుడు మనోజ్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే13:** అనపర్తి మండలం రామవరం లో భక్త ఆంజనేయ స్వామి వారి జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమంలో పాల్గొన్ని,స్వామి వారిని దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,రామవరం,కుతుకులూరు గ్రామ కూటమి నాయకులు. ఈ కార్యక్రమంలో రామవరం గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రోజుకు రూ.523 కోట్లు అప్పు తెస్తున్న చంద్రబాబు

-- కూటమి ప్రభుత్వం అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

-- సూపర్ సిక్స్‌లో నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి అమలు ఎప్పుడు?

-- మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి




**అంకుశం న్యూస్‌అనంతపురం, మే 13 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో 23 నెలల్లోనే రూ.3.61 లక్షల కోట్లు అప్పు చేశారని.. ఆ డబ్బు ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు తెలియజేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రభుత్వ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురంలోని హెచ్ఎల్‌సీ కాలనీలో ఉన్న వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో రూ.3.32 లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.10 లక్షలు చేశారంటూ దుష్ప్రచారం చేశారని మండిపడ్డాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, డీబీటీ ద్వారానే రూ.2.73 లక్షల కోట్లు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. నాన్ డీబీటీతో కలుపుకుంటే రూ.4.58 కోట్లు ప్రజలకు లబ్ధి కలిగిందన్నారు. కానీ చంద్రబాబు సీఎం అయ్యాక 23 నెలల్లోనే రూ.3.61 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు సూపర్‌సిక్స్ హామీలు అమలు చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పి.. ఇప్పుడు గత ప్రభుత్వంలో అమలైన పథకాలను కూడా నిలిపివేశారన్నారు. సూపర్ సిక్స్‌లోని నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్న హామీని కూడా అమలు చేయలేదన్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ వ్యవస్థ పూర్తిగా నీరుగారిపోయిందని, నెట్‌వర్క్ ఆస్పత్రులకు బకాయిలు చెల్లించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అప్పుగా తెచ్చిన డబ్బులన్నీ ఎక్కడికి వెళు_న్నాయని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నా ప్రజా సమస్యలను పరిష్కరించడం కంటే వైసీపీని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడంపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పోలీసు శాఖను అడ్డుపెట్టుకొని పరిపాలన సాగిస్తోందని, ప్రజా సమస్యలు బయటకు రాకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నా జిల్లాలో రైతాంగ సమస్యలపై ప్రజాప్రతినిధులు కనీస సమీక్ష కూడా నిర్వహించడం లేదన్నారు. హంద్రీనీవా కాలువను 11 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరించాలని కోరారు. శ్రీశైలం ప్రాజెక్ట్‌లో 780 అడుగుల నుంచే రోజుకు 7 టీఎంసీలకు తెలంగాణ తీసుకెళ్తోందన్నారు. 11 వేల క్యూసెక్కులతో హంద్రీనీవాను విస్తరిస్తే 40 రోజుల్లో 40 టీఎంసీలను తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. 2012 నుంచి కృష్ణా జలాలు వస్తున్నా ఆయకట్టుకు నీరందించలేని పరిస్థితి ఉందన్నారు. తక్షణం ఆయకట్టును స్థిరీకరించి 3.50 లక్షల ఎకరాలకు నీరందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, జిల్లా కేంద్రమైన అనంతపురంలోనే శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు.

# అపరదాన కర్ణుడు బసివిరెడ్డి విగ్రహం ఏర్పాటు పై నోటీసు ఇవ్వడం దారుణం

– లోలోపల రగిలిపోతున్న రెడ్డి సామాజిక వర్గం



ప్రజలమనసులో చెరగని ముద్ర వేసుకున్న కొవ్వూరి బసివిరెడ్డి వంటి మహనీయుని విగ్రహం ఏర్పాటుకు ఆటంకం

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే13:** ఊరు వాడ అనేక ప్రాంతాల్లో అనుమతులు లేకుండా రోడ్డు పక్కనే అనధికారికంగా విగ్రహాలు ఏర్పాటు చేసిన సంఘటనలు కోకొల్లలు. అటువంటిది అపర దాన కర్ణుడుగా పేరుగాంచిన పెదపూడి మండలం గొల్లల మామిడాడ కు చెందిన కీర్తిశేషులు కొవ్వూరి బసివి రెడ్డి విగ్రహం ఏర్పాటులో “రాజకీయ క్రీ నీడలు” కమ్ముకోవడం పై “రెడ్డి”సామాజిక వర్గానికి చెందిన పలువురు గుర్రుగా ఉన్నారు.కుల మతాలకతీతంగా వేలాది ఎకరాలు దానం చేసిన కొవ్వూరి బసివిరెడ్డి విగ్రహం ఏర్పాటును ప్రశ్నిస్తూ గ్రామ పంచాయతీ నుంచి అధికారికంగా నోటీసు జారీ చేయడం పట్ల గొల్లల మామిడాడకు చెందిన ప్రజలే కాకుండా అనపర్తి రెడ్డివర్గానికి చెందిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్య అన్నదానాలు, విద్యా సేవ ద్వారా గోదావరి జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో అనేక జిల్లాల్లో సేవలందించి కలుగచేయడం పట్ల పలు రెడ్డి పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పాటికే ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఒక గొల్లల మామిడాడ లోనే కాకుండా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో విగ్రహాలు ఏర్పాటు చేయాలని అటువంటిది బసివిరెడ్డి సొంత గ్రామంలో అది కూడ ప్రైవేట్ స్థలములో ఏర్పాటు చేయడాన్ని కూడా తప్పుగా భావించి నోటీసు జారీ చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. చినుకు చినుకు గాలి వానగా మారినట్లు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రజలంతా ఏకమై బసివిరెడ్డి విగ్రహంకు ఎటువంటి ఇబ్బంది కలిగించినా ఉవ్వెత్తున ఎగసిన కెరటంలా ఉద్యమం చేపట్టేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది.పార్టీలకతీతంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పలువురు మహనీయుడు కొవ్వూరి బసివిరెడ్డి విగ్రహంకు నోటీసు ఇచ్చి ఆటంకం కలుగచేయాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే13:** శ్రీ హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా బిక్కవోలు మండలం తొస్సిపూడి గ్రామం కాలువ రేవులో వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి దర్శించుకున్న అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి వారికృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ద్వారంపూడి వీర వెంకట రామారెడ్డి (తంబి), గ్రామ అధ్యక్షులు నల్లమిల్లి త్రినాథ్ రెడ్డి (బాబి), కొవ్వూరి వెంకటరెడ్డి, తేతలి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ గుబ్బల అన్నారం, మాజీ సర్పంచ్ విస్సాకోటి సుబ్బారావు, చింతా సత్యనారాయణ రెడ్డి(బొండ స్వామి), సబ్బెళ్ళ సత్తిరెడ్డి (బుజ్జి), గొలుగూరి సూర్యనారాయణ రెడ్డి (సూర్య భాయ్), డి. అప్పన్న, పడాల వీర రాఘవరెడ్డి, సత్తి రామ రెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి(చిరుత), తేతలి శ్రీనివాసరెడ్డి (ఫ్యాన్సీ), చింత శ్రీనివాసరెడ్డి, తేతలి సత్యనారాయణ రెడ్డి, పైడిశెట్టి శ్రీను, చింతా రామారెడ్డి, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుందాం



**అంకుశం మే 13 ఉరవకొండ :** రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ట్రాఫిక్ నిబంధనల అమలకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని విడపనకల్లు ఎస్ఐ ఖాజా పిలుపునిచ్చారు. బుధవారం విడపనకల్ మండల వ్యాప్తంగా ఎస్సై కాజా ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు.?గడేకల్ –విడపనకల్లు రోడ్డులోని ఆర్.కొట్టాల గ్రామ సమీపంలో ఎస్ఐ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అటుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాలు,కార్లు మరియు ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలపై ఈ-చలానాలను నమోదు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై, అంటే హెల్మెట్ లేని వారు, లైసెన్స్ మరియు సరైన పత్రాలు లేని వాహనదారులపై నిబంధనల మేరకు సూచనలు సలహాలు ఇచ్చి మరోసారి ఇదేవిధంగా ప్రయాణాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.కేవలం జరిమానాలు విధించడమే కాకుండా, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అతి వేగంతో వెళ్లడం, మైనర్లు వాహనాలు నడపడం మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.?ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ మరియు వాహన పత్రాలు కలిగి ఉండాలని ఎస్ఐ ఖాజా సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## బలపరీక్షలో నెగ్గిన విజయ్

తమిళనాడులో నూతనంగా కొలువుదీరిన విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం విశ్వాస పరీక్షలో గట్టెక్కింది. విజయ్‌కు అనుకూలంగా 144 ఓట్లు, వ్యతిరేకంగా 22 ఓట్లు వచ్చాయి. పీఎంకే, బీజేపీకి చెందిన మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా నిలిచారు. విజయ్ ప్రభుత్వం బల పరీక్షలో నెగ్గినట్టు స్పీకర్ జీజిణ ప్రభాకర్ ప్రకటించారు. మే 13వ తేదీలోగా మెజారిటీ నిరూపించుకోవాలని గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆదేశించిన నేపథ్యంలో బుధవారం ‘ఫ్లోర్ టెస్ట్’ నిర్వహించారు. విశ్వాస పరీక్షపై తీర్మానాన్ని సీఎం విజయ్ ప్రవేశపెట్టారు. తమిళనాడు అసెంబ్లీ చర్చ సందర్భంగా తొలుత మాట్లాడిన కాంగ్రెస్ సభ్యులు తాము విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. విజయ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకున్న తొలి మూడు నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వాపక్షాలు విజయ్‌కు మద్దతు ప్రకటించాయి. సీఎం విజయ్ ప్రమాణస్వీకారానికి ముందు గవర్నర్ ఆర్లేకర్ పలుమార్లు తిరస్కరించిన తీరుపై సీపీఎం అభ్యంతరం వ్యక్తం చేసింది. తమిళనాడులో గవర్నర్ రూల్‌ను అడ్డుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం తమిళనాడు హక్కులను కాలరాస్తోందని సీపీఐ ఆరోపించింది. విజయ్ ఐదేళ్లపాటు కొనసాగాలని వీసీకే అశాభావం వ్యక్తం చేసింది. అయితే ఓఎస్?డీగా వ్యక్తిగత జ్యోతిష్యుడిని విజయ్ నియమించడంపై అభ్యతరం వ్యక్తం చేసింది. విజ్ఞానశాస్త్రానికి సీఎం అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ఏఎంఎంకే బహిష్కృత ఎమ్మెల్యే కామరాజు సైతం విజయ్‌కు మద్దతు ఇచ్చారు. ఒక్క ఎమ్మెల్యే ఉన్న డీఎండీకే సైతం విజయ్‌కు మద్దతు తెలిపింది. డీఎంకేతో పాటు అన్నాడీఎంకే పళనిస్వామి వర్గం వ్యతిరేకించాయి. బలపరీక్షకు ముందుగానే విజయ్, తమిళనాడు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని డీఎంకే నేత ఉధయనిధి స్టాలిన్ ఆరోపించారు. 65 శాతం తమిళనాడు ఓటర్లు విజయ్‌కి వ్యతిరేకంగా ఓటు వేశారని పేర్కొన్నారు. తమ కూటమి పక్షాలతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారని విజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమిళనాడులో రీల్ ప్రభుత్వం కాకుండా రియల్ ప్రభుత్వం ఉండాలని పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించిన జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే13:** ఆత్రేయపురం మండల ర్యాలీ గ్రామంలో నిర్వహిస్తున్న ర్యాలీ ప్రీమియర్ లీగ్-2 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 70 టీమ్స్ ఈ టోర్నమెంట్లో పాల్గొనడం అభినందనీయం అన్నారు, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, గెలుపు ఓటములు పక్కన పెట్టి క్రీడా స్ఫూర్తితో, స్నేహభావంతో ఆడాలని, ప్రతి ఆటగాడు తమ ప్రతిభను కనబర్చేలా ఆడాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. అనంతరం మొదటి మ్యాచ్కు సంబంధించి కొమరాజులంక, లక్ష్మీ పోలవరం గ్రామాల జట్లకు తాస్ వేసి లీగ్ ను ప్రారంభించారు.ఈ ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తున్న వారిని, స్పాన్సర్లను అభినందించారు.

## పదవ తరగతి ప్రతిభ చూపిన విద్యార్థిణీ, విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తాం.. స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా. దంపతులు



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 13:** ధర్మవరం తో పాటు పరిసర ప్రాంతంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థిణీ విద్యార్థులకు తగిన ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని స్పందన ఆసుపత్రి అధినేతలు డాక్టర్ బషీర్ ,డాక్టర్ సోనియా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగాలు చేయని పేద ఎస్సీ, ఎస్టీ తల్లిదండ్రుల పిల్లలకు, వారి చదువుల కోసం మా స్పందన ఆసుపత్రి తగిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. అర్హులైన వారు తగిన ఆధార పత్రాలతో తమ చిరునామా, ఫోన్ నెంబర్ తో హాస్పిటల్ లో రిసెప్షన్ లో ఈ నెల అనగా మే 20వ తేదీ లోపల అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని 10 వ తరగతి, విద్యార్థిణీ విద్యార్థులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నూతన ఎస్బిఐ రీజినల్ మేనేజర్ గా కె రమేష్ బాబు పదవీ బాధ్యతలు స్వీకరణ.




**అంకుశం న్యూస్ ధర్మవరం;; మే 13:** నూతన ఎస్బిఐ రీజినల్ మేనేజర్ గా కె. రమేష్ బాబు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. వీరు అనంతపురం నుంచి బదిలీగా ధర్మవరం కు రావడం జరిగింది. గతంలో ఉన్న శశిధర్ అనంతపురంకు బదిలీ అయ్యారు. అనంతరం రమేష్ బాబు మాట్లాడుతూ బ్యాంకు కస్టమర్లకు అన్ని విధాల తన సహాయ సహకారాలను అందిస్తానని, వారి అభివృద్ధి బాటే మా లక్ష్యము అని తెలిపారు. బ్యాంకు కస్టమర్లకు ఎటువంటి సమస్యలు ఎదురైనను తాను పరిష్కరిస్తానని తెలిపారు. అదేవిధంగా ఎస్బిఐ బ్యాంకు ఎన్నో రకాలుగా కస్టమర్లకు సేవలు అందిస్తోందని తెలిపారు. ఆ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.

## వైభవంగా రిషికేష్ శ్రీ చంద్రమౌళీశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

మే 15న వైభవోపేతంగా కల్యాణోత్సవం

**అంకుశం న్యూస్ తిరుపతి మే 13:**హిమాలయ పర్వత శ్రేణుల నడుమ పవిత్ర గంగాతీరాన వెలసిన రిషికేష్ ఆంధ్రాశ్రమంలోని శ్రీ చంద్రమౌళీశ్వరస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. మే 12న ప్రారంభమైన ఈ ఉత్సవాలు మే 16వ తేదీ వరకు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఇందులో భాగంగా మే 15న జరిగే స్వామివారి కల్యాణోత్సవానికి ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మే 13న ఉదయం సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చి ఆధ్యాత్మికానందాన్ని పంచారు. మే 14న ఉదయం శేషవాహనం, రాత్రి గజవాహన సేవలు నిర్వహించనున్నారు. మే 15న ఉదయం సింహవాహన సేవ అనంతరం రాత్రి శ్రీ స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. అనంతరం వృషభవాహన సేవ నిర్వహిస్తారు. మే 16న ఉదయం త్రిశూలస్నానం, తిరుచ్చి ఉత్సవం, సాయంత్రం ధ్వజావరోహణం, రావణాసుర వాహన సేవలతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

మే 15న కల్యాణోత్సవం బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన కల్యాణోత్సవం మే 15న సాయంత్రం 4.30 గంటలకు జరుగనుంది. గృహస్తులు (ఇద్దరు) రూ.501/- టికెట్ కొనుగోలు చేసి ఈ దివ్యోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందవచ్చు.

ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహిస్తూ భక్తులను అలరిస్తున్నారు.